# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 327 మంగళవారం | 16 జూలై 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


## గిరిజన కుటుంబానికి అండగా ఉంటాం



పార్టీ నుంచి రూ.5లక్షల సాయం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో..

# మురుగు @ అండర్ బ్రిడ్జీలు





పెద్ద బ్రిడ్జీలో పాతాళ గంగ.. చిన్న బ్రిడ్జీలో వర్షపు నీరు

రెండూ మురుగు నీటికి నిలయాలు | ఇబ్బందులు పడుతున్న వరంగల్ ప్రజలు | పట్టించుకోని బల్దియా అధికారులు

వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని గేట్ అవతల, గేట్ ఇవతల అన్నట్లుగా విభజిస్తున్న రెండు అండర్ బ్రిడ్జీలు మురుగునీటికి నిలయాలుగా మారాయి. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ బ్రిడ్జీలు గ్రేటర్ పాలకవర్గం, ఇంజినీర్ల నిర్లక్ష్యంతో ఆశించిన ఫలితాలను ఇవ్వడంలేదు. వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సమీపంలో ఎంతో కాలంగా ప్రజలకు అందుబాటులో ఉన్న బ్రిడ్జి అడుగు నుంచి పాతాళ గంగ ఉబికివస్తూ.. మూడు కాలాలపాటు మురుగు నీరు వచ్చి చేరుతుంటే.. హంటర్ రోడ్డులోని చిన్న బ్రిడ్జి ప్రాంతం చినుకుపడిందంటే చాలు చిత్తడిగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారుతోంది. పాత బస్తీగా పేరుగాంచిన అండర్ బ్రిడ్జి ప్రాంతంలో వేలాది పేద కుటుంబాలు, కార్మికులు, చిన్న ఉద్యోగులు, చిరు వ్యాపారాలు చేసేవారు జీవిస్తున్నాయి. నిత్యం వీరంతా ఉపాధి అవకాశాలు, చదువులు, ఆసుపత్రులు ఇతరత్రా ఏ పనులకోసమైనా బ్రిడ్జి దాటి సిటీలోకి అడుగు పెట్టాల్సిందే. అంటే అండర్ రైల్వే గేటు ప్రాంతంలోని వారికి ఈ రెండు బ్రిడ్జీలే ప్రధాన రహదారి మార్గాలన్నమాట. భక్తి శ్రద్ధలతో గుడికి వెళ్లాలనుకున్న మహిళలు సైతం ఈ మురుగు నీటినుంచే ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొనడంపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రధాన రహదారి మార్గాలు బల్దియా అధికారుల నిర్లక్ష్యానికి గురవుతున్నాయంటూ మండిపడుతున్నారు. మురుగు నీరు నిలువకుండా చేయడంలో బల్దియా పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్



2 లో..

## ప్రజలతో మమేకం కండి

మానవీయ కోణంలో చర్యలు తీసుకోండి

క్షేత్రస్థాయి పర్యటనలతోనే సమస్యలకు పరిష్కారం

కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

## టార్గెట్‌లపై ఇంప్రూమెంట్ కనిపించాలి

లేకుంటే అధికారులపై చర్యలు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



8లో..



## బీరన్న బోనాలకు సర్వం సిద్ధం

ఏర్పాట్లు పూర్తి చేసిన ధర్మకర్తల మండలి

8లో